జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 9



## 'తూర్పు' లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయిన పల్లి వినోద్ కుమార్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కెసిఆర్) జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోనీ పోచమ్మ మైదాన్ జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మరియు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి
- గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్,మల్లంపల్లి,గోవింద రావు పేట 4 మండలాల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణ లో ఏర్పాటుచేసిన వర్మీ కంపోస్ట్ తయారీ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు.అనంతరం ములుగు,మల్లంపల్లి

మిగతా 2 లో...



## ఏజెన్సీ గ్రామాల్లో వైద్య శిబిరాలు

- వివిధ వ్యాధులపై ప్రజలకు అవగాహన



**వెంకటాపురం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలుబాక,తిప్పాపురం,వీర భద్రవరం సబ్ సెంటర్లలో మంగళవారం జిల్లా అధికారి డాక్టర్ గోపాలరావు,క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ సూచనల మేరకు ఉచిత మొబైల్

మిగతా 2 లో...

## అంధకార గ్రామానికి..
# వెలుగు దీపం

- ప్రతి వాడ... ప్రతి వీధి పండు వెన్నెలలా మారిన గ్రామం
- వెలుగుల వెనుక సర్పంచ్ చీదురు శంకర్ సంకల్పం

ఒకప్పుడు రాత్రి కాగానే చీకటిలో మునిగిపోయేది పర్వతగిరి గ్రామం.. వాడలన్నీ నిశ్శబ్దంగా, వెలుగు లేని వీధులతో కనిపించేది. కానీ నేడు అదే గ్రామం రాత్రివేళ పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.

● పర్వతగిరి, ప్రజాజ్యోతి



2 లో..

## 'తూర్పు' లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ప్రాణత్యాగాలకు సిద్ధమై ఉద్యమాన్ని నడిపారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ కల అసాధ్యం అని అనుకున్న సమయంలో, ఉద్యమాన్ని ఆశగా మార్చిన నాయకుడుగా, జైలులు, నిర్బంధాలు, అవమానాలు ఎదుర్కొని కూడా వెనకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చూపిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని, కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని, సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి చారిత్రక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో కెసిఆర్ వెలుగులు నింపారు. తెలంగాణ అంటే పేదరికం కాదు, తెలంగాణ అంటే అభివృద్ధి, గౌరవం, ఆత్మవిశ్వాసం అని దేశానికి చాటి చెప్పారు. కేసీఆర్ ఆలోచనలే తెలంగాణకు దిశానిర్దేశం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జీలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో వైద్య శిబిరాలు



(మొదటి పేజీ తరువాయి...)

ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 66 మంది రోగులకు ఎక్సే పరీక్షలు చేశారు. ముందు రోజు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలు శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని సమాచారం అందించారు. శిబిరంలో రోగుల వద్ద నుండి తెమడ సేకరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ క్యాంపులో డయాబెటిక్, హైపర్ టెన్షన్, జ్వరం, దగ్గు ఇతర వ్యాధులు కలిగిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీతో ఐదు నిమిషాలలోనే ఎక్సరే పరీక్షలు పూర్తవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ ఎలెక్ట్ ఇండియా డిస్టిక్ కో ఆర్డినేటర్ టి రాజు, ఎక్సరే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టీబి సూపర్వైజర్ వెంకటేశ్వర రావు, కోటిరెడ్డి, రామలక్ష్మి, రాజేష్, మోహన్, కృష్ణ, భూపతిరావు, ధనలక్ష్మి, వెంకటరమణ, శాంత, కృష్ణవేణి, లక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తరిగొప్పుల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి:** భోజ్యతండాలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు. .భోజ్యతండా గ్రామ అధ్యక్షులు జాటోత్ దేవ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వార్డ్ నెంబర్ భూక్య శ్రీను మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప నాయకుడని, ఆయన చూపిన మార్గంలోనే ప్రజాసేవ చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు మరియు పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లావుడ్య సుగుణభీమా గ్రామ బి అర్ ఎస్ ఊపా అధ్యక్షులు లావుడ్య శ్రీనివాస్ వార్డ్ నెంబర్స్ ఆమోస్ జగపతి జంపన్న కార్యకర్తలు రాజు కిషన్ భీమా రమేష్ బాలు రాజేందర్ శ్రీనివాస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

మండలాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టంపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధిచెందేలా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని, గ్రామ అభివృద్ధిపై పాలక మండలి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకంలో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు. సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీలకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌళిక వసతులు కల్పించాలి అనే అంశాలపై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్య వివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించడం, మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి, అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజుల పాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆత్మ కమిటీ చైర్మన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అంధకార గ్రామానికి.. వెలుగు దీపం


- ప్రతి వాడ... ప్రతి వీధి పండు వెన్నెలలా మారిన గ్రామం
- వెలుగుల వెనుక సర్పంచ్ చీదురు శంకర్ సంకల్పం

**ఒకప్పుడు రాత్రి కాగానే చీకటిలో మునిగిపోయేది పర్వతగిరి గ్రామం.. వాడలన్నీ నిశ్శబ్దంగా, వెలుగు లేని వీధులతో కనిపించేది. కానీ నేడు అదే గ్రామం రాత్రివేళ పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.**

● పర్వతగిరి, ప్రజాజ్యోతి



అందుకు కారణం.. పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం. పదవిలోకి వచ్చిన వెంటనే గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వీధిలైట్ల లేమిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్పంచ్, ప్రతి వాడకు, ప్రతి వీధికి వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. మలుపులు, స్కూల్ పరిసరాలు, ఆలయాల దగ్గర అదనపు లైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని పూర్తిగా వెలుగులతో నింపారు. ఇప్పుడు రాత్రివేళ గ్రామంలోకి అడుగుపెడితే చీకటి కాదు...భయం కాదు...కేవలం వెలుగు మాత్రమే కనిపిస్తోంది. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇక నిర్భయంగా తిరుగుతున్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని గ్రామస్తులు స్పష్టంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇన్నేళ్లు చీకటిలో ఉన్న మా గ్రామాన్ని వెలుగులతో నింపారు. ఇది కేవలం లైట్ల పని కాదు మా జీవితాల్లోకి వచ్చిన మార్పు అని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పాలన అంటే కేవలం పథకాలు అమలు చేయడం కాదు ప్రజల భద్రత, గౌరవం, జీవన ప్రమాణం పెంచడం అని సర్పంచ్ చీదురు శంకర్ నిరూపించారని గ్రామ పెద్దలు ప్రశంసిస్తున్నారు.





# వేయిస్తంభాల దేవాలయం బ్రహ్మోత్సవాలలో రుద్రేశ్వరునికి విశిష్ట అన్నపూజ

- రుద్రేశ్వర సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమము





**హనుమకొండ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** చరిత్రప్రసిద్ధిగాంచిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి.ఉదయం ఉత్తిష్ఠ గణపతి ఆరాధనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం రుద్రేశ్వర స్వామికి లఘున్యాసక ఏకవార రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు స్వామివారికి అభిషేక సేవలు సమర్పించగా, ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రుద్రేశ్వర స్వామివారికి 51 కిలోల పెరుగన్నం, మిరియాల పొడి, సొంటి పొడి సమర్పిస్తూ అన్నసూక్త మంత్ర పఠనంతో విశిష్టమైన అన్న పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని అర్ధనారీశ్వర రూపంలో అలంకరించారు. రుద్రుడు లింగరూపంలో గౌడ రుద్రేశ్వరి దేవితో ఏకత్వాన్ని సూచిస్తూ అర్ధనారీశ్వర స్వరూపంగా దర్శనమిచ్చారు.శివపురాణ ప్రకారం రుద్రేశ్వరి దేవి రుద్రపారాయణం జపించగా శివునిలో అర్ధభాగాన్ని పొందినట్లు వేదగాథలు చెబుతున్నాయి. అర్ధనారీశ్వర స్వరూప దర్శనం ద్వారా దాంపత్య దోషాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా దంపతులు విశేషంగా హాజరై స్వామివారి కటాక్షం పొందారు.మహాశివరాత్రి సందర్భంగా వివిధ విభాగాల సిబ్బంది, భక్తుల వల్ల తెలియక జరిగిన పొరపాట్లకు ప్రాయశ్చిత్తంగా పంచ భూతాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని ఐదు ముఖాలు పంచభూతాల ప్రతీకలుగా భావించబడుతాయి. కర్మ, అకర్మ, వికర్మ, జ్ఞాన, భక్తి అనే ఐదు భావాలకు శివారాధనలో విశిష్ట స్థానం ఉంది. లయకారకుడైన పరమేశ్వరుని ఆరాధనలో ఈ తత్త్వాలు ఆధ్యాత్మిక మార్గదర్శకంగా నిలుస్తాయని పండితులు పేర్కొన్నారు.శైవాగమ శాస్త్రాల ప్రకారం శివ పార్వతుల సమైక్యం మానవజాతి ఆధ్యాత్మికతకు మూలాధారం. శివశక్తి తత్త్వం మనిషిలోని అంతర్లీన శక్తిని మేల్కొలిపి పరమశివ అనుగ్రహాన్ని పొందే మార్గమని శివపురాణాలు వివరిస్తున్నాయని తిరుపతి జిల్లా నుండి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ కుమార స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు.మంగళవారం ఆలయ ప్రాంగణంలో వాసుదేవ రెడ్డి, అనిల్ కోడియా, ప్రదీప్ కోడియా, సరోజనమ్మల దాతృత్వంతో మహాదాన కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు గట్టు మహేష్ బాబు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సతీష్ కుమార్, కట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ విషయాన్ని ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ వెల్లడించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్ ను మండల ఏవో రాజ్ కుమార్ ఆవిష్కరణ

- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆఫీసులో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో మండల రైతు వేదికలో ఏవో రాజ్ కుమార్ చేతుల మీదుగా రైతు రక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం పరిరక్షణ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ క్యాలెండర్ను రూపొందించినట్లు ప్రతి నెల వ్యవసాయానికి సంబంధించిన ముఖ్య సూచనలను పంటల సాగు విధానాలు ఎరువులు వినియోగం నీటి నిర్వహణ వంటి అంశాలను క్యాలెండర్లో పొందుపరిచినట్లు భాస్కర్ వివరించారు. రైతులు ఈ క్యాలెండర్ను వినియోగించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు రక్షణ సమితి రైతుల హక్కుల సాధనలో ఎల్లప్పుడూ ముందుంటుందని అదేవిధంగా రైతులకు సకాలంలో యూరియా అందించాలని ఈ సందర్భంగా కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతుల ఐక్యతే శక్తి అని అందరూ సంఘటితంగా ఉండాలని కోరారు. మండల ఏవో రాజ్ కుమార్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి రైతుల పక్షాన నిలబడి ముందు వరుసలో ఉండి రైతుల పట్ల కృషి చేస్తున్న హింగే భాస్కర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ ఓ పున్నం చందర్, రైతులు నాగరాజు, అల్లి కుమారస్వామి, సమ్మయ్య, సదానందం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్థిక సహాయం



**శాయంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు 25 వేల ఆర్థిక సాయం అందించారు. శాయంపేట గ్రామానికి చెందిన మేరగుత్తి కిరణ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న తన తోటి చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా మృతుడి కుటుంబానికి మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేసి మేమున్నామంటూ ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ధైనంపల్లి సుమన్ 12 వార్డ్ నెంబర్ మారపల్లి చిరంజీవి గొట్టి ముక్కల రాజకుమార్ రాజు ,ఆకునూరి సూర్యప్రకాష్ , సురేష్, బూర నాగరాజు, కుమారస్వామి మారపల్లి సారంగపాణి కోటి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లోని చర్చి పాస్టర్ బిషప్ ఎస్. సామ్యూల్ సన్ విజయ్ కుమారులు సుదర్శన్ తో నవీన శాంసన్ తో కీర్తి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగా కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, నాయకులు.గంపల శివకుమార్. మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు జన్మదిన వేడుకలు



**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ జాతిపిత , ఉద్యమ 'ప్రగతి రథ సారధి , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల టిఆర్ఎస్ శ్రేణులు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా చెట్లను నరకడం నేరం

- డిప్యూటీ రేంజర్ కోటేశ్వరరావు



**శాయంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** అనుమతి లేకుండా చెట్లను నరికినచో కఠిన చర్యలు తీసుకోబడుతుందని డిప్యూటీ రేంజర్ కోటేశ్వర్ రావు తెలిపారు.మంగళవారం శాయంపేట గ్రామానికి చెందినరైతు సంజీవరావు తుమ్మచెట్టును కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన, కలప వ్యాపారీ బండారు ఓదేలు అటవిశాఖ అనుమతిలేకుండ చెట్టును యంత్రంతో నరికాడు, విషయం తెలుసుకున్న, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, మరియు,పర్యావరణ పరిరక్షణ ఐఖ్యవేధిక సభ్యుడు మారపెల్లి సునీల్ హన్మకొండ రేంజి పరకాల డిప్యూటీ రేంజర్ కోటేశ్వర్ రావుకు సమాచారం అందించారు.తదనంతరం సంగటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ రేంజర్ వాల్టా చట్టాన్ని ఉల్లంగించి,అక్రమంగ తుమ్మచెట్టును,నరికినందుకు,కలప వ్యాపారి, బండారు ఓదేలు పైన కేసు నమోదు చేసి 4440..రూపాయల జరిమానా విధించారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంబరంగా జరిపి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ శ్రేణులు

**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ జాతిపిత , ఉద్యమ 'ప్రగతి రథసారధి , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ అధినేత కే సీ ఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బరిగేలా బాబు, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ అక్బర్, చిట్యాల వెంకన్న, బైరు యాకయ్య, దోకుడు దేవేందర్, చందు నాయక్, వీర్ నాయక్, శ్రీనివాస్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, కత్తి సోమన్న, చందు లక్ష్మను, ల్యాదేళ్ల ప్రశాంత్, ఎండీ యకూబ్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపికైన పోగు అశోక్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):**వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పోగు అశోక్ రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపిక అయ్యాడు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ వారు ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పరిశోధన పత్రాలు పంపివ్వాలి అని కోరగా అందులో ఉపాధ్యాయుడు అశోక్ సమర్పించిన పరిశోధన పత్రం ఎంపిక అయిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుడు పోగు అశోక్ గత ఏడు సంవత్సరాలుగా వరుసగా రాష్ట్రస్థాయి సదస్సుతో ఎంపిక అవుతున్నారు. అదేవిధంగా ఎన్సీఈఆర్టీ కేంద్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ నిర్వహించి జాతీయస్థాయి సదస్సులకు కూడా వరుసగా రెండుసార్లు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సదస్సుకు ఎంపికైన అశోకుని డిఇఓ రంగయ్య నాయుడు, ఏ ఎం ఓ సుజన్ తేజ, డి.ఎస్.ఓ శ్రీనివాస్ ఖిల్లా వరంగల్ మండల ఎంఈఓ ప్రసాద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- **వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క**





**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** తాడ్వాయి మండలం మేడారం వన దేవతలను మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మంత్రి సీత క్క మాట్లాడు తూ. మేడారంలో పారిశుద్ధ్య పను లు కొనసాగించాలని, మేడారం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉం చాలని డీపీఓ వెంక య్య ను ఆదేశించారు. నిరంతరం దోమల, ఈగల నివారణ చర్యలు చేపడుతూ ఉండాలని సూచించారు.

## రైతులు ఆప్ ద్వారా యూరియా ఎరువులను బుకింగ్ చేసుకోవాలి

- **వీరభద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి**

**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:**మండలంలోని రైతులు యాప్ ద్వారా యూరియా ,ఎరువుల ను బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికార వీరభద్రం మంగళవారం రైతులకు సూచించారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు ఎరువుల పంపిణీని పరిశీలించడంతో పాటు యాప్ గురించి పలువురు రైతులను అడిగి వారికి అవగాహన కల్పించారు. సొంత భూమి సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్ డిఎస్ రైతులుటమా సెల్ ఫోన్ నంబర్ ద్వార యూరియా బుక్ చేసుకోవచ్చు అని తెలిపారు. స్మార్ట్ఫోన్ లేని రైతులు పిఎసిఎస్, ప్రైవేటు షాపు వద్దకు ఆధార్ కార్డు ,మొబైల్ తీసు కెళితే అక్కడ ఉన్న ఏఈవో, వలంటీర్ యాప్లో బుకింగ్ చేయిం చేందుకు సహకరిస్తారన్నారు.మొబైల్ నంబర్ తప్పు ఉన్న రైతులు సంబందించిత ఏఈవో కలిసి సరిచేసుకోవాలి. ఓటిపి కొట్టి లాగిన్ ఆయ్యాక రైతులు మొదటి వారి పంటల వివరాలను నమోదు చేయాలి.తరువాత మండలంలో ఉన్న డీలర్లు వద్ద సొసైటీ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు కనిపిస్తున్నాయి.తరువత విస్తీర్ణం సాగు చేసిన పంట బట్టి మాకు సరిపడ యూరియా బస్తాలు చూపిస్తుంది.ఎలా అంటే వరి 2 బస్తాలకు 1 ఎకరాల భూమికి, మొక్కజొన్న అయితే ఒక ఎకరం కి 4బస్తాలు వ స్తాయ్. మీరు సాగు చేసిన పంటను బట్టి తగు బస్తాలను చూపించిన విధంగ ధశాల వారిగా తీసుకోవాలి..మండలంలో ఉన్నా స్టాక్ బట్టి ప్రైవేట్ లేడా సొసైటీలో యూరియా బ్యాగులు బుక్ చేసుకోవాలి..బుక్ చేస్కున్న ఐడీ తెచ్చుకొని ఆధార్ కార్డు తేసుకోని సంబంధించిన సొసైటీ లేక ప్రైవేట్ డీలర్ వద్ద వెళ్లి బ్యాగులు తీసుకోవలి..బుక్ చేసుకున్న సమయం నుండి 24గంటల వరకు అవకాశం ఉంటుంది.ఒక దశ లో బుక్ చేస్తున్నా కా మరల 15రోజుల తరువాత చేసుకోవచ్చు.గతం లో లాగా క్యూ లైన్లు , వెయిటింగ్ లేకున్నా రైతులు తమ ఇంటి వద్ద ముందే యూరియా బుక్ చేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేశారు. డీనిని అందరు సద్వినియోగంగా పర్చుకోవాలి అని కోరుతున్నట్లు ఏఓ వీరభద్రం తెలియచేశారు.ఈ కార్యక్రమం లో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల మేడం గారు పాల్గోని రైతులకి వరి, మొక్కజోన్నలో సస్యరక్షణ చర్యలు తెలిపారు..సేంద్రీయ వ్యవస్థ గురించి దాని ప్రాముఖ్యత గురించి వివరించి,రైతులని సేంద్రీయ వ్యవస్థ ,భూసార పరిరక్షణ గురించి తాగు సూచనలు ఇచ్చారూ...కార్యక్రమం ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ అంటే కేసీఆర్... కేసీఆర్ అంటే తెలంగాణ

- **తెలంగాణ ఉద్యమ కారుడు, కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో సేవలందించడానికి తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు మరిన్ని శక్తి సామర్థ్యాలు కలగాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆకాంక్షించారు. మంగళవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా నగరంలోని ఉర్సు ఆర్య సమాజం మందిరంలో దేవయాగం హోమం నిర్వహించారు. పురోహితులు మంత్రి గుడిమల్ల వేద ప్రకాష్ మంత్రోచ్చారణతో కార్పొరేటర్ మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు పూజలో పాల్గొన్నారు. అనంతరం కేకు ను కట్ చేసి పండ్లను పంచి, మంకీ ఫుడ్ కోర్ట్ లో మొక్కలను నాటారు. శరత్ మాక్సి విజన్ హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించినారు. కేర్ దయాబెటిస్ సెంటర్ ద్వారా 110 మందికి ఉచిత బీపీ షుగర్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కెసిఆర్.. కెసిఆర్ అంటేనే తెలంగాణ.. అందుకే తెలంగాణ జాతిపిత గా కెసిఆర్ గుర్తింపు పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని హామీలు గుప్పించి ఏ ఒక్కటి నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై లేనిపోని నిందారోపణలు కుట్రలు పన్నుతున్నారని అటువంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి , నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతం, పోలెపాక రాజన్ బాబు, శెట్టి మోహన్, సాదుల రంజిత్, కుండె రాజు, టంటం నరసింహ, గోనె మధు, ఆవునూరి ఐలేశం, కల్యాణపు వెంకటేశ్వర్లు, గుడిమళ్ళ శ్రీనివాస్, దాసరి రాజు, గుడిమల్ల ప్రభాకర్, నరిగె సదానందం, మహిళా నాయకురాళ్లు గుల్లపెల్లి కర్ణ, ఎండి వహీదా, ఆవునూరి సునీత, ఎలుగల మానస, అస్మ, సమీనా, పుట్టబత్తుల స్రవంతి, గౌడ సరోజన, కెంచ పద్మ, సమత తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండలం లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

- **సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**



**టేకుమట్ల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :**టేకుమట్ల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ టేకుమట్ల,చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు,వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్ని మాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన,ప్రాణ నష్టంసంభవిస్తుందనిఅన్నారు.ఆదివారం రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు గడ్డి కట్టలకు నిప్పు అంటుకోగా భూపాలపల్లి నుండి అగ్ని మాపక కేంద్రం గ్రామానికి చేరుకునే సరికే అవి అగ్నికి ఆహుతిఅయ్యాయాని,ఇకనైనా ప్రభుత్వం స్పందించి టేకుమట్ల మండలంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేస్తే టేకుమట్ల,చిట్యాల, మొగుళ్లపల్లిమండలాలకు సౌకర్యవంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

- **డిసిఇబి కార్యదర్శి గారే కృష్ణమూర్తి**



**రాయపర్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు నుండి (17/2/2026) నుండి 24/02/2026 వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో 10వ, తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమైనవి అని డిసిఈబి సెక్రెటరీ గారే కృష్ణమూర్తి అన్నారు. మంగళవారంనిర్వహించబడుతున్న తెలుగు పరీక్షను గారే కృష్ణమూర్తి ప్రారంభించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఊకలు మరియు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సన్నూర్ పాఠశాలలను సందర్శించారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇప్పుడు నిర్వహించబడే ప్రీ ఫైనల్ పరీక్షలు విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు దోహదపడతాయనిఅన్నారు.విద్యార్థిని విద్యార్థులు పరీక్షల నిర్వహణలో భయాందోళన మరియు ఎలాంటి మానసికమైనటువంటి ఒత్తిడికి గురుగాకుండా ఉండాలని విద్యార్థులు విషయాల వారీగా సిద్ధమై అంశాలను పరీక్షల్లో పొందుపరిచి మంచి మార్కులు సాధించాలని మంచి ప్రతిభను కనపరిచి వార్షిక పరీక్షలు మంచి ఫలితాలు సాధించాలని అదేవిధంగా విద్యార్థులు రాత నైపుణ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని పబ్లిక్ పరీక్షల యందు రాత నైపుణ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని ఆయా పాఠశాలలోపనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయునిఉపాధ్యాయులు ఈ పరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి పరీక్ష అనంతరము వెంట వెంటనే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు వారి ప్రతిభకు సంబంధించినటువంటి మార్కులు తెలియపరచి ఇంకా మెరుగైన ఫలితాల కోసం సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులు వార్షిక పరీక్షలో మంచి ఫలితాలు సాధించుటకు తల్లిదండ్రులతో మరియు ఆయా పాఠశాలల విషయావారి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులందరూ హాజరయ్యే విధంగా చూడాలని కోరారు అదేవిధంగా విద్యార్థుల విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు సమయానికి హాజరై ఉదయము సాయంకాలము నిర్వహించబడుతున్న ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని ప్రభుత్వం అందిస్తున్నటువంటి అల్పాహారాన్ని సాయంకాలం వేళలో విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయుల ద్వారా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో రాయపర్తి స్థానిక మండల విద్యాశాఖ అధికారి వి.శ్రీనివాస్ మరియు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సన్నూరు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైలారం ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ మెడికల్ & హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ .వెంకట్ ,జె. రాజ్ కుమార్ నియామకం
- హాజరైన రాష్ట్ర నాయకులు దుర్గం శ్రీనివాస్, సుభాష్ , రఫీ యుద్దీన్



**భూపాలపల్లి టౌన్,ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :**భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు మంగళవారం రోజున, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సుంకరి వెంకట్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రఫీ యోద్దీన్ హాజరైనారు. ఈ సమావేశంలో ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు అందించాలని, పిఆర్సి స్లాబు విధానాన్ని రద్దు చేసి క్యాడర్ బేసిక్ ఇవ్వాలని , మహిళలకు వేతనంతో కూడిన ప్రసూ తి సెలవులు ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కమిటీని రాష్ట్ర నాయకులు ప్రకటించడం జరిగింది. ఈ జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఎస్ వెంక ట్, ఉపాధ్యక్షులుగా స్వప్న కుమారి, కే రాజేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జే రాజ్ కుమార్, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్ తో పాటుగా పదిమంది కమి టీ సభ్యులను సంయుక్త కార్యదర్శి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం అనంతరం నూతనం గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు వెం కట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ యూ నియన్ యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలుపుతూ, నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు తోటి ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సెక్రటరీలు కిషోర్ నరేందర్ రా జేందర్ స్వప్న కుమారి రమణ రాజేష్ మరియు చిట్యాల మహాదేవపూర్ పరకాల ఆస్పత్రిలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట భౌతిక దేహాలకు మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మృతుల వివరాలు.వార్త దినపత్రిక నర్సంపేట ఆర్ సి ఇంచార్జ్ రడం శ్రీనివాస్ తండ్రి క్రీ"శే రడం సారయ్య తిమ్మంపేట గ్రామానికి చెందిన క్రీ"శే దండు మల్లమ్మ బర్వవంతపురం గ్రామానికి చెందిన క్రీ"శే సకినాల సమ్మయ్య బొబ్బరంపల్లె గ్రామానికి చెందిన అనుముల రాజిరెడ్డి తల్లి క్రీ"శే అనుముల రాంబాయి నర్సంపేట మండలం చంద్రయ్య పల్లె గ్రామానికి చెందిన క్రీ"శే భాషబోయిన రాజమ్మ నర్సంపేట మండలం చంద్రయ్య పల్లె గ్రామానికి చెందిన క్రీ"శే బర్గెల ఎల్లమ్మ నర్సంపేట మున్సిపాలిటీ లోని ముగ్ధంపురం లో క్రీ"శే చీకటి భాగ్యవతి గార్ల భౌతిక దేహాలకు,మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

- కెసిఆర్ హయాంలోనే మండలం అభివృద్ధి
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**పలిమేల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమకారుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అలం సత్యనారాయణ మరియు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లో పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో పలిమేల మండలం రూపు దిద్దుకుని నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాట్ల తో పాటు మండలానికి మరియు మండల కేంద్రం నుండి అన్ని గ్రామ పంచాయతీలకు, గ్రామంలోని అన్ని వాడలకు రోడ్ల నిర్మాణం తో పాటు వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు బిఆర్ఎస్ ప్రభుత్వమే చేసిందని, వ్యవసాయం చేసుకునే రైతులకు రైతుబంధు అనే పథకం ఏర్పాటు చేసి నిర్ణీత సమయంలో రైతుకు డబ్బులు అందించిన ఘనత కెసిఆర్ దేనని వికలాంగులకు, వితంతువులకు పించన్లు పెంచడంతోపాటు పలు నూతన పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి సారయ్య, గోమాస ఆదినారాయణ, సప్పిడి మాంతయ్య మరియు పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 6.24 లక్షల బీమా అందజేత

- పది సంవత్సరాల వరకు ప్రతి నెల 3000 రూపాయల చొప్పున పెన్షన్ అందజేత



**చెన్నారావుపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**రోడ్డు ప్రమాదంలో మరణించిన పాలసీదారుడి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అండగా నిలిచింది. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మరాఠి భీరయ్య మూడు సంవత్సరాల క్రితం స్థానిక ఏజెంట్ హంస వెంకటేశ్వర్లు ద్వారా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఏడాదికి 30,000/- రూపాయల ప్రీమియంతో పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో, ఆ పాలసీకి సంబంధించిన క్లెయిమ్ మొత్తాన్ని సంస్థ మంగళవారం అందజేసింది.కుటుంబానికి ఆర్థిక భరోసా బాధిత కుటుంబానికి 6,24,982/- రూపాయల బీమా మొత్తంతో పాటు, రాబోయే పది సంవత్సరాల వరకు ప్రతి నెలా 3,000/- రూపాయల చొప్పున పెన్షన్ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ...జీవిత బీమా అనేది కేవలం పెట్టుబడి మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అవసరం,ఆపద సమయంలో కుటుంబం రోడ్డున పడకుండా ఆర్థికంగా ఆదుకోవడానికి బీమా ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులు కామని రవీందర్, హంస వెంకటేశ్వర్లు, సంస్థ ఉద్యోగులు శివాజీ, మధుకర్, ప్రవీణ్ చరణ్ రాజ్, జకీర్ హుస్సేన్, విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





**నర్సంపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**నర్సంపేట తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినకారణజన్ముడుసాధించిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ( కేసీఆర్ ) 72 జన్మదిన సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బానాసంచ కాల్చి,కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను,62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా,తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. నా రాష్ట్రం నాకు ముఖ్యం, నా ప్రాణం తెలంగాణ, తెలంగాణకు నీళ్లు రావాలి, నా ప్రజలు బాగుపడాలి.దాన్ని నేను కళ్లారా చూసి సంతోషపడాలి'అన్నదే ఆయన లక్ష్యం. అదే స్ఫూర్తి,పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారు.తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు"అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,నియోజకవర్గ కోఆర్డినేటర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, యువజన విభాగం అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు,మహిళా విభాగం బాధ్యులు,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ ఆర్కే బీచ్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

- రాష్ట్రాల సరిహద్దులు దాటిన కేసీఆర్ ప్రభంజనం



**నెక్కొండ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ):**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ ఆత్మగౌరవ ప్రదాతగా పేరుగాంచిన కేసీఆర్‌కు ఉన్న ప్రజాదరణకు ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు గటిక అజయ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఒక రాజకీయ శక్తిగా మలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన నాయకత్వం కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, దేశ రాజకీయాలకే దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆర్కే బీచ్ ప్రాంతమంతా 'కేసీఆర్ జిందాబాద్', 'తెలంగాణ గుండెచప్పుడు కేసీఆర్' అనే నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ, యువ నాయకులు గోపాగాని శ్రీకాంత్, తిప్పని సుభాష్‌తో పాటు ఏపీకి చెందిన కేసీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రగూడెంలో బాల్యవివాహాల నిర్మూలనకు అవగాహన రథం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** బాల్యవివాహాలు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో అవగాహన రథాన్ని ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జె.ఆర్.సి.షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రచార రథాన్ని గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ప్రజలను హెచ్చరించారు. బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు జరిపే ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన శిక్షలు పడతాయని స్పష్టం చేశారు. సమాజంలో బాలికల భద్రత, వారి విద్యకు ప్రాధాన్యత పెంచాల్సిన అవసరం ఉందని వారు నొక్కి చెప్పారు.గ్రామాల్లోని సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టగలమని వారు పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రచార రథం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించనుంది.ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో.ఆర్డినేటర్ టీ శిరీష, ప్రశాంతి, కల్పన, గాయత్రి, ప్రభాకర్ పాల్గొన్నారు

# కొండాపూర్, గోవిందపూర్‌లో ప్రకృతి వ్యవసాయంపై రైతుల ఆసక్తి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించే లక్ష్యంతో కొండాపూర్, గోవిందపూర్ గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నూతన చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ రైతులకు ప్రకృతి సాగు విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం రైతులు అధిక మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల భూమి సారం పూర్తిగా తగ్గిపోతోంది. ఇది దీర్ఘకాలంలో పంట దిగుబడులు తగ్గిపోవడానికి, పెట్టుబడి పెరిగిపోవడానికి దారితీస్తోంది. దీనిని నివారించడానికి, కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం కోసం మన మండలంలోని కొండాపూర్, గోవిందపూర్ గ్రామాలను ఎంపిక చేసింది అని ఆమె వెల్లడించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, లాభాలు పెరుగుతాయని అధికారి వివరించారు. ఈ విధానంపై రైతులు ఆసక్తి కనబరిచారు. అనంతరం నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన ఆమె, యూరియా స్టాక్ రిజిస్టర్, ఆన్‌లైన్ వివరాలను పరిశీలించారు. రైతుల నుంచి ఎరువుల లభ్యతపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి రజిత బన్న, ఏఈఓలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- - మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి
- - పాలు-పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ శ్రేణులు





**వెంకటాపూర్ ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్ళపాడ్ సెంటర్‌లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు శ్రమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత భారత రాష్ట్ర సమితి స్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ చూపిన దీక్ష,పట్టు దల,త్యాగాలు రాష్ట్ర చరిత్ర లో సువర్ణ అక్షరాలతో నిలిచి పోతాయని అన్నారు.ఒకే లక్ష్యంతో కోట్లాది ప్రజలను ఏకం చేసి,పార్లమెంట్‌లో తెలంగాణ సాధనకు కట్టుబడి నిలిచిన నేత కేసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో అనేక పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు.రైతు బంధు, రైతు బీమా,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు,కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధి,రైతు సంక్షేమం,మహిళా సాధికారతకు బాటలు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి తెలంగాణనినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గై అశోక్,పాలంపేట సర్పంచ్ చల్లగొండ రాజు,కాసర్ల కుమార్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, చిక్కుల కళ్యాణ్ గోపి,నాయకులు నూనె రమేష్,రాజేందర్,తోట సంపత్,అల్లిమియా,ప్రసాద్ రెడ్డి,బోయిని సదయ్య,రవి, మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

- పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు
- పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి17** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం మంగళవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు ఊరేగింపు లో పాల్గొన్నారు . సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, కార్తిక్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# నల్లబెల్లి మండల ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం





**నల్లబెల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండల ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ముగిశాయి. యూనియన్ బలోపేతం, సభ్యుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లందరూ నూతన నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో యూనియన్ అధ్యక్షుడిగా నాగంపల్లి బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, ఉపాధ్యక్షునిగా హర్షం యాకయ్య, కార్యదర్శిగా కన్నెబోయిన అశోక్, కోశాధికారిగా మెరుగు రమేష్ ఎన్నికైనట్లు సభ్యులు వెల్లడించారు. కార్యవర్గ సభ్యులుగా సట్ల నాగరాజు, కన్నెబోయిన గణేష్, తొర్రూరు రాజులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ.. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల రవాణా విషయంలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా పాటించేలా డ్రైవర్లలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, యూనియన్‌ను సేవా దృక్పథంతో ముందుకు నడిపిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.


# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి17** తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచి తెలంగాణ ఉద్యమంలో అందరినీ భాగస్వామ్యం చేసి బక్క పలుచని శరీరమే అయిన మొక్కోవని ఆత్మవిశ్వాసంతో సబ్బండ వర్ణాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర కలను నిజం చేసిన తెలంగాణ స్వాప్నికుడు తెలంగాణ సాధకుడు పోరాటయోధుడు నిత్య కృషివలుడు అపర భగీరధుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా కెటిపిపి ఉద్యోగులు కార్మికులు అర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన పోరాటాలు ఉద్యమాలు వంటి సంఘటనలు గురించి గుర్తు చేయడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 17.** మంగళవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ వెంకటరమణారెడ్డి పాల్గొన్ని కేక్ కట్ చేసి,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల వేంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఒక్క సంవత్సరం ఉచితంగా డిష్ కనెక్షన్ అందించారు. అదేవిధంగా 27వ వార్డులో కౌన్సిలర్ వాసాల ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో శరత్ హాస్పిటల్ వారి సహకారంతో వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇది న్యాయ సమర్థమైంది ధర్మమైనటువంటి కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడమేనని,సబండ వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా,నేడు ప్రతిపక్ష నాయకుడిగా మన నాయకుడు కొనసాగుతున్న విషయం మన అందరికి తెలుసు.చాలా మంది నాయకులు వస్తుంటారు కానీ అందరికంటే భిన్నంగా ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రజల యొక్క హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి కేసీఆర్ గారు. ముఖ్యంగా మన ఇంట్లో ఆడపిల్లలు నీళ్ల కొరకు సుదూర ప్రాంతాలకు పోయి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండకూడదు అని ప్రతి ఇంటి లోస్వచ్ఛమైనటువంటి గోదావరి, కృష్ణా జలాలు ఇవ్వాలనే సంకల్పం తోటి చేపట్టినటువంటి కార్యక్రమమే మిషన్ భగీరథ కార్యక్రమం. నేడు హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిది.ఈరోజు మన రాష్ట్రానికి చెందిన వాళ్లే కాదు భారతదేశం నుంచి వచ్చిన అనేక మంది వ్యక్తులు ఇక్కడ ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉపాధి పొందుతూ స్థిరపడ్డారు.హైదరాబాద్ నగరం ఈరోజు బాగా అభివృద్ధి చెందుతున్నటువంటి నగరాలతో పోటీపడే స్థాయికి వచ్చింది. అంతేకాదు ముఖ్యంగా రైతుల గురించి చాలా రాజకీయ పార్టీలు మాటలు చెప్పినయి కానీ ఎవరు కూడా చేయని విధంగా మొట్టమొదటిసారిగా రైతు నాయకుడిగా ఉన్నటువంటి కేసీఆర్ గారు ఏ నాయకుడు విన్నవించకుండానే, ఆయనే ఒక్క రైతుగా ఆలోచించి ఎకరానికి పదివేల రూపాయల రైతుబంధు ఇచ్చి రైతుల పాలిట రైతు బాంధవుడయ్యాడు.వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు రెండు వేల పెన్షన్ ఇచ్చి పెద్దకొడుకు అయ్యాడు. ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ రూ. 100016/-ఇచ్చి మేనమామ అయిండు. చరిత్రలో నిలిచిపోయే పరిపాలన చేసి ప్రజల మనస్సు గెలుచుకున్న కేసీఆర్ గారికి ఆ భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని, ఆయన పరిపాలనలో తెలంగాణ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుతూ వారికీ భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజల తరుపున శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, నూతనంగా ఎన్నిక కాబడిన కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తరీగోప్పల మండల కేంద్రంలో కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు

- ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నేత కెసిఆర్
- మాజీ ఎంపీపీ హరిత సుదర్శన్
- బాణాసంచా పేల్చి కేక్ కట్ – స్వీట్లు పంపిణీ
- తెలంగాణ సాధనలో కెసిఆర్ సేవలను కొనియాడిన నాయకులు



**తారీగోప్పుల, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :** తారీగోప్పుల మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజి ఎంపీపీ హరితసుదర్శన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ అని కొనియాడారు. రైతు బాంధవుడు, హరిత ప్రేమికుడు అయిన కెసిఆర్ సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకత్వం కెసిఆర్దేనని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో లబ్ధి పొందాయని చెప్పారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఆయన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలివేరు లింగం, భూక్య జుమ్లాల్, తాళ్లపెల్లి రాజేశ్వర్, పోచయ్య, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, చెన్నూరి సంజీవ, ప్రభుదాస్, బుస యాదగిరి ఆకుల సురేష్ సుదీర్ అంకం రాజారామ్ చింతల జైపాల్ సాయిల్లా రాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గుంటూరుపల్లి పాఠశాల విద్యార్థులు ఎంపిక

**పర్వతగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** ఇటీవల ఓ సిటీలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలలో పర్వతగిరి మండలంలోని జెడ్పి హెచ్ఎస్ గుంటూరు పల్లి విద్యార్థులు బానోతు ప్రవీణ్, బానోతు దీపికలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల పిఈటి మన్నెం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల బృందం ఇద్దరికి అభినందనలు తెలిపారు. ఈనెల 20 నుంచి 23 వరకు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియం లో జరిగే సీఎం కప్ వాలీబాల్ పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సరళ, గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ కన్న సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనంద్ మోహన్ రావు ,సాయిరాం కుమార్, బొల్లం రాజు, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, గోపాలరావు, రాధిక, సునీత తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రం లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి17** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు ఎస్ కే హఫీజ్ నేతృత్వంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు.పార్టీ ఆధ్వర్యంలో డీజే ఏర్పాటుచేసి,బాణసంచా కాలుస్తూ ఘనంగా ఏర్పాట్లు చేశారు.అనంతరం అందరికీ పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు,మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఎడెల్లి మల్లారెడ్డి, చెన్నబోయిన కృష్ణ, మాజీ సర్పంచులు రామంచ భద్రయ్య, పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతి – శంకరయ్య,తోట మానస –శ్రీనివాస్,పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపీటీసీలు మంద అశోక్ రెడ్డి, కొయ్యలభద్రయ్య, నాయకులు గంజి జనయ్య,పేరాల దేవేందర్ రావు,సాంబయ్య, నగరంపల్లి ఉపసర్పంచ్ దాంసాని శ్రీకాంత్,పబ్బ రవి,బొట్ల స్వామి, పాశికంటి రామకృష్ణ, గాజర్ల చింటూ, భాస్కర్ రావు, కొడారి ఓదెలు, ఎండీ.ఇమ్రాన్, వాజిద్, తాళ్లపల్లి సాయి, మార్క సాయి, శంకు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**వెంకటాపురం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని వెంకటాపురం మండల వ్యవసాయ అధికారి నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రతి రైతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించే రైతు భరోసా,పీఎం కిసాన్,రైతుబీమా వంటి పథకాలు లబ్ధి చేకూరాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని తెలిపారు.ఇందుకోసం బుధవారం నుండి వారం రోజులపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రోజుకు ఒక గ్రామం చొప్పున తిరుగుతూ ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తారని,ప్రతి రైతుకి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇచ్చే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోకపోతే సంబంధిత పథకాలు రైతులకు అందవని స్పష్టం చేశారు.ఇంతవరకు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరించి పూర్తి చేసుకోగలరని తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథం ప్రారంభం



- వయసు మార్చిన తేదీలతో పెళ్లిళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు అధికారుల హెచ్చరిక.

**ఖానాపురం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** బాల్య వివాహాలు సామాజిక రుగ్మతని, వీటిని అరికట్టడం అందరి బాధ్యతని ఖానాపురం తహశీల్దార్ నంగనూరు రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు ఎంపీడీఓ వనపర్తి అద్వైత, ఎస్సై రఘుపతి పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల శారీరక పక్వత లేని చిన్న వయసులోనే గర్భం దాల్చడం వల్ల మాతృ మరణాలతో పాటు శిశు మరణాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బాలికల పుట్టిన తేదీలను మార్చి అక్రమంగా వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రచార రథం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ జిల్లా కో–ఆర్డినేటర్ టి. శిరీష, ప్రభాకర్, ప్రశాంతి, కల్పన, గాయత్రి తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ భరోసా

- 50 కేజీల బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన శ్రీరామోజీ ఉపేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఆ కుటుంబానికి నేనున్నానంటూ ధైర్యం చెప్పి, వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, ఉప్పు నూతల రాజు, కేతుడి జయపాల్ రెడ్డి, లక్క కుమారస్వామి, రాజిరెడ్డి, ఎడ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కారణజన్ముడు మాజీ సిఎం కేసిఆర్

- - తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేసిఆర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ములుగు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ..గ్రామ పంచాయతీగా ఉన్న ములుగును జిల్లా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి,దొడ్డిపెల్లి రఘుపతి, ఆకుతోట చంద్రమౌళి,కాకి పురుషోత్తం,బేతి సతీష్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్,ములుగుమున్సిపల్ కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు,గోనెల భారత్,రేసోజు పద్మ వేణుచారి,బైకని అనూష సాగర్,సర్పంచులు భూక్య అమర్ సింగ్, రమేష్, ఉప సర్పంచ్,అన్న తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గరిగె రఘు, ముంజాల బిక్షపతి,కొళ్ళ వెంకన్న, పైడిమల్ల భాస్కర్,మాదం సాగర్,నాజర్ ఖాన్,అంకుస్, యూనిస్,బిఆర్ఎస్ వి జిల్లా ఇంచార్జి కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు,రాజేష్, కుమార్ పాడియా,చంటి,శివ కిషోర్ పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత కేసిఆర్

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడిచెర్ల ప్రసాద్
- 29వ డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు
- భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు, నిరుపేదలకు బట్టల పంపిణీ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలోని 29వ డివిజన్ రామన్నపేట, బట్టలబజార్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడిచర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత కే.సి.ఆర్ అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పేద ప్రజల సంక్షేమమే కే.సి.ఆర్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించాలని కోరుతూ ప్రసిద్ధ భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం ఎదుట నిరుపేదలకి బట్టలు పంపిణీ చేశారు. అనంతరం రామన్నపేటలోని ఆంధ్ర బాలికా పాఠశాలలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి, వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకొండ్ల సదాంత్, ఎండీ షఫీ, దోమ రమేష్, గోపి, పసునుటి రాకేష్, సుమన్, శేషు, రంజిత్, విజయ్ రావుల పెల్లి తదితర నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి:** టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్,ప్రధానకార్యదర్శి ఆకునూరి తిరుపతి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు హరిత ప్రేమికుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి సాధించిన తెలంగాణ ను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని అన్నారు.పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బందెల నరేష్,బిల్లకంటి ఉమేందర్ రావు,పింగిలి వెంకటేశ్వర రెడ్డి,బొడ్డు సదానంద,నల్లబెల్లి రవీందర్,దొడ్ల కోటి, పసరుగొండ లక్ష్మణ్, వర్ధచారి,ఎల్లస్వామి,కొండ్ర ఓధలు,టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి,వెలిశెట్టి సురేష్,బొండ్ల మహేష్,ఎంబాడీ రాజేందర్,ప్రభాకర్ రావు,అభిరాజు,జక్కుల కిరణ్,ఆరుణ్ కుమార్,రాకేష్,సాద మహేందర్,రాజయ్య, రాజేష్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు



**చెన్నారావుపేట ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ.. కేసీఆర్ గారు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన పోరాటం, పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు న్యాయం చేసిన గొప్ప నాయకుడు ఆయన,అని అన్నారు.మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. రైతుబంధు, మిషన్ భగీరథ, గురుకుల పాఠశాలల వంటి పథకాలు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాయని, కేసీఆర్ మార్గదర్శకత్వంలో పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, యూత్ ప్రెసిడెంట్ , మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)కు వినతి పత్రం అందజేత

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రెవెన్యూ శాఖలో పని చేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలని కోరుతూ ములుగు జిల్లాలో పని చేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారం సిసిఎల్ఏ కార్యాలయం నుండి జారీచేయబడిన మెమో ప్రకారం రెవెన్యూశాఖలో పని చేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపి వేయాలని ఆదేశాలు ఇచ్చిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశముందని అన్నారు. అదేవిధంగా ములుగు జిల్లాలో పని చేస్తున్న 11 మంది వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని మాలో చాలా మంది వయోపరిమితి దాటి పోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ముఖ్యంగా ఈ(632)మంది సిబ్బంది,వారి కుటుంబాల సామాజిక భద్రత,ఆర్థిక స్థిరత్వం జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారి సేవలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ఆర్థిక సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు బి.రమేష్, వెంకటాపూర్,జి.అన్నపూర్ణ ములుగు,ఎం.ప్రశాంత్ కలెక్టరేట్ ములుగు,ఎస్.రవి ములుగు, కె.సాయిగౌతమ్ తాడ్వాయి, నరేందర్,శ్రీనివాస్,కలెక్టరేట్ ,వివిధ మండల ఆపరేటర్లు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవసేవ

- సర్పంచ్ చీదురు శంకర్



**పర్వతగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విశ్వజెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అనాధలు,కంటి చూపు లేని వారికి ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నటువంటి ఐరిష్‌సొసైటీకి పదివేలు విరాళాల సేకరించి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐరిష్ సొసైటీ ఆర్గనైజర్ వెన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వరంగల్, మహబూబాద్, పాల్వంచలో బ్రాంచి లు ఏర్పాటు చేసి అనాధలకు కంటి చూపు లేని వారికి ఉచితంగా విద్య, వసతి కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఆనాధలు,వైకల్యంతో బాధపడుతున్న వారికి సహాయం కోసం విరాళాలు సేకరించిన విద్యార్థులను అభినందించి.ఈ ప్రశంసాపత్రం, మెడల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై అవగాహన






**వెంకటాపురం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ,మానవహక్కుల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో మానవహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మానవహక్కుల కమిటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య తమ బృందంతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు హరీకృష్ణ,మండల కమిటీ అధ్యక్షులు జయరాజు,జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఈసీ మెంబర్ ఏడుకొండలు, మంగపేట ,వెంకటాపురం మండల అధ్యక్షులు వాళ్ల బృందం హాజరయ్యారు.ఈ సందర్భంగా కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్ దురాజు మాట్లాడుతూ..మానవహక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని,అవి ఎక్కడ ఉల్లంఘించబడినా వాటికి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలిపారు.ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య మాట్లాడు తూ..మానవహక్కుల ఉల్లంఘనలు చాలా వరకు కుటుంబ స్థాయిలోనే ప్రారంభమవుతున్నాయని,ప్రతి కుటుంబంలో పరస్పర గౌరవం,సమానత్వం ఉంటే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మానవహక్కులు ఉల్లంఘించబడితే తమ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. సమాజంలో మానవహక్కుల పట్ల చైతన్యం పెంపొందించడంలో కాఫెడ్ సంస్థ,మానవహక్కుల కమిటీ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టిన రోజు వేడుకలు



**కన్నాయిగూడెం, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కన్నాయిగూడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా స్థాపించిన సంక్షేమా పథకాలు.ప్రధానమంత్రి మోడీ సైతం ఆచరించడం కేసిఆర్ ఆలోచన విధానం నేడు భారతదేశంలో కూడా పథకాలు అందేలా చేశాయని సుబ్బుల సమ్మయ్య అన్నారు.పదేండ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చిన దూరదృష్టి నాయకుడని, సంక్షేమం పథకాలు, సాగునీరు, రైతు బాంధవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడన్నారు. తెలంగాణ జాతి కోట్లాది ప్రజల విశ్వాసం., ఉద్యమ స్ఫూర్తి ప్రతిరూపం అయినా గులాబీ దళపతి గౌరవ నియులు కేసీఆర్ గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి ఏటూరు గ్రామ పంచాయతీ గా సర్పంచ్ అభ్యర్థిగా గెలిచినా కుర్సం రమాదేవిని కన్నాయిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వెంకటాపురం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,బంగారు తెలంగాణ స్వప్నికుడు,తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా,ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన జననేత,బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్):జన్మదిన వేడుకలను మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఆయన ఫోటోకి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులుగొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ..2001వ సంవత్సరంలో పార్టీ పెట్టి తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించిన నాయకుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసిఆర్ పది సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని అన్నారు.అనంతరం మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..కెసిఆర్ అంటేనే త్యాగాలు ఆయన త్యాగం చేయని పదవి లేదు తెలంగాణ సాధన కోసం డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే,ఎంపీ,కేంద్ర మంత్రి పదవికి తృణపాయంగా రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని చేపట్టారని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవులు త్యాగం చేసి ఢిల్లీ ప్రభుత్వాన్ని,పెద్దలను ఒప్పించి,మెప్పించి ఢిల్లీ మెడలు వంచి చావు నోట్లో తలపెట్టి అమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించిన ఉద్యమ నాయకుడని తెలియజేశారు.అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి అక్కడున్నటువంటి రోగులకు పలురకాల పళ్ళు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిదర్ర దామోదర్,సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ,ఉద్యమ నాయకులు చిడెం రవికుమార్,ముడుంబా శ్రీనివాస్,సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్,సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి ,డి రమ్య,సోలం ఓంపతి,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, విఆర్కె పురం ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి,యువ నాయకులు బట్ట నాగేంద్ర, మాచర్ల నాగేశ్వరరావు,యూత్ అధ్యక్షులు నాని,వేల్పూరి రవి,నామన సాయి, తుమ్మ రామకృష్ణ,జక్కుల సమ్మయ్య,బొల్లె శంకర్రావు,కిరణ్,బొల్లె సిన్ని,కన్నా రెడ్డి,మాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన డా. హరి రమాదేవి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీ.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, 'వీ కేర్' సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.హరి రమాదేవి తమ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, రైతన్నల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని, ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని పెంచాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేండ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు హరి రమేష్ బాబు, సభ్యులు డా.భాగ్యలక్ష్మి , ఉమ, మౌనిక, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ

- వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు



**పర్వతగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు పర్వతగిరి పీహెచ్‌సీని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవల తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి విధుల్లో క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు విధానంపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, పిల్లల టీకాలు, వ్యాధుల నివారణ చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు తీరును, సంబంధిత రికార్డులను పరిశీలించి లోపాలను సరిదిద్దాలని, సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు సమయానికి చికిత్స అందేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా పనిచేయాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. పీహెచ్‌సీలో శుభ్రత, మందుల లభ్యత, రోగుల సౌకర్యాలపై కూడా సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, ఫార్మసి ఆఫీసర్ రాజేందర్, పిహెచ్ఎన్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్వ సంత, స్టాఫ్ నర్సు రజిత, కల్పన, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు చమన్ పార్కు స్థలాల పరిరక్షణకు చర్యలు

- మున్సిపల్ అధికారుల క్షేత్ర స్థాయి సందర్శన

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ పరిధిలోని ఉర్సు చమన్ ప్రాంతంలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలు క్రమంగా కబ్జాలకు గురవుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎసిపి ఏం.శ్రీనివాస్ రెడ్డి, టిపిబిఓ కే.అనిల్ కుమార్ మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ ఎం సౌజన్య లు సంయుక్తంగా అట్టి ఖాళీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కాలనీ వాసులు మాట్లాడుతూ ఉర్సు శివారు సర్వే నంబర్ 210లో గల మున్సిపల్ ఖాళీ స్థలాలను రంగశాయిపేటకు చెందిన కొందరు వ్యక్తులు కొనుగోలు చేసినట్లుగా పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్నించగా తామంతా కోర్టు ద్వారా న్యాయ పోరాటం చేయగా ఇరువర్గాల పత్రాలు పరిశీలించిన న్యాయస్థానం అట్టి స్థలాలు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందినవేనని తీర్పు వెలువరించారు. కనుక కోర్టు తీర్పు అనుసరించి ఇట్టి స్థలాలను ప్రజల అవసరార్థం పరిరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల విశ్రాంతి కోసం, పిల్లల ఆటస్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిన పార్కు స్థలాలను కబ్జా చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా పార్కులను సంరక్షించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. స్థానికులు అధికారుల చర్యలను స్వాగతిస్తూ, పార్కులను రక్షించాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెరుగు రాజయ్య, జక్కం దామోదర్, గుండు పూర్ణ చందర్, తోట సారయ్య, కేడల ప్రసాద్, కొంతం లక్ష్మమ్మ, రామగోని కాంతమ్మ, బక్కి లింగయ్య, అల్లం సమ్మక్క, ముత్తినేని వీరేందర్, సంపత్, రంగు సతీష్, అల్లం సురేష్, బక్కి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.